https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
బుధవారం/జనవరి/18/2023
https://vijayamdaily.com





## నేడు ఖమ్మంలో..
# 'చంద్ర'గర్జన

- -నలుగురు సీఎంలు, మాజీ సీఎం రాక
- -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి డి.రాజా తో పాటు కమ్యూనిస్టు పార్టీల కార్యదర్శులు హాజరు
- -హైదరాబాద్ కు చేరుకున్న సీఎంలు, మాజీ సీఎం
- -నేడు ఉదయం ప్రస్తుత రాజకీయాలపై చర్చ
- -ఉదయం 10గంటలకు రెండు హెలికాప్టర్లలో యాదాద్రికి
- -బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు సర్వం సిద్ధం
- -భారీ జన సమీకరణ కోసం నేతల కసరత్తు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాకు కల్వకుంట్ల చంద్రశేఖరుడు రానే వస్తున్నారు..భారత రాజకీయాలపై గర్జించేందుకు వస్తున్నాడు. ఆయనతో పాటు తోటి ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులను వెంటపెట్టుకుని వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాజకీయాల్లోకి వెళ్లాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీగా నామకరణం చేసిన సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాలకు మూలమైన బీఆర్ఎస్ పార్టీ తొలి బహిరంగ సభను ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్నారు. అందుకు గాను ఈ సభకు సంబంధించిన భారీ ఏర్పాట్లు చేస్తుండగా,

మిగతా 2లో..

## చరిత్ర తిరగరాస్తున్న
# 'ఖమ్మం కలెక్టరేట్'



- -ఖమ్మం కలెక్టరేట్ మహర్ధశనే
- -దేశం గర్వించదగ్గ నేత వర్ధంతి నేడు..?
- -నలుగురు సీఎంల చేతుల మీదగా నేడు ప్రారంభం
- -ముస్తాబైన నూతన కలెక్టరేట్ భవనం
- -మంత్రి పువ్వాడ అజయ్ అభివృద్ధి అమ్ములపొదిలో సరికొత్త శిఖరం జిల్లా కలెక్టరేట్
- -రాత్రి వేళ వెలుగులు విరజిమ్ముతున్న భవనం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం కలెక్టరేట్ కు మహర్ధశ పట్టింది. ఆ భవనం చరిత్ర సృష్టించబోతుంది. ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో, ఎవరు ఊహించని విధంగా ప్రారంభం జరుగుతుంది అనడంలో సందేహమే లేదు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో, దేశంలోని ఏ ప్రభుత్వ భవనంకు దక్కని అరుదైన గౌరవం ఖమ్మం కలెక్టరేట్కు

మిగతా 2లో..



## ట్రెండింగ్ నేత
# సంజీవ్

- -'నాయక్' వైపు పెద్దాయిన చూపు
- -మూడేళ్లుగా ఇల్లెందు పై ఫోకస్..
- -వరస పర్యటనలతో బిజి బిజీ..
- -మారుమూల గ్రామాలను సందర్శిస్తున్న 'నాయక్'
- -తుమ్మల ఆశీస్సులతో ముందుకు పయనం

3లో

(తమ్మిశెట్టి, ఇల్లెందు- విజయం న్యూస్)

సంజీవ్ నాయక్...! ఈ పేరు ఇప్పుడు ఇల్లెందులో బ్రాండ్ గా మారింది.. ఏడాది కాలంగా ఆయన పేరు మారుమోగుతుంది.మూడేళ్ల నుంచి ఇల్లెందు నియోజకవర్గంపై దృష్టి పెట్టిన ఆయన వరుస పర్యటనలతో జనంలోకి వెళ్తున్నారు. ఆలయాల శంకుస్థాపన, శుభకార్యాలకు హాజరవుతున్న ఈ నాయకుడు, ప్రజల్లను కలుస్తూ కలుపుకుని పోయేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. బంజార బిడ్డ అయిన సంజీవ్ నాయక్ పై ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కీలక నాయకుడి కన్ను పడినట్లు కనిపిస్తోంది. ఆయన అనుచరుడిగా ఉన్నప్పటికి ప్రత్యేకంగా ఆయన పేరుతో ఇల్లెందులో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో సంజీవ్ నాయక్ ఇల్లెందు నియోజకవర్గం పై గురి పెట్టినట్లేనా..? అనే ప్రచారం జరుగుతుంది..ఈ నేపథ్యంలో 'విజయం ప్రతినిధి' అందించే ప్రత్యేక కథనం ఇది.

# నేడు ఖమ్మంలో 'చంద్ర' గర్జన

(మొదటిపేజీ తరువాయి)

ఆ ఏర్పాట్లన్ని పూర్తి చేసుకుని బహిరంగ సభకు సర్వం సిద్ధమైయ్యింది. భారీ హొర్డింగ్ లు, తోరణాలతో పాటు నేతల కటౌట్లు, ర హదారులకు రెండు వైపుల జెండాలు, తోరణాలతో ఖమ్మం నగరం గులాబీ మయమైంది. ఈ సభకు ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలలోని పది అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు మహుబూబాబా, సూర్యపేట జిల్లాలలోని ఆరు నియోజకవర్గాల నుంచి భారీగా పార్టీ కార్యకర్తలను తరలించేందుకు ఏర్పట్లు చేస్తున్నారు. గ్రామాల్లోకి వాహనాలను ఏర్పాటు చేశారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు పాదయాత్ర చేసేందుకు సిద్ధమైయ్యారు. పాదయాత్ర ద్వారా వేదిక వద్దకు రావాలని నిర్ణయం తీసుకున్నారు.

చంద్రుడు గర్జిస్తారా..?

ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఏపీ, ఛత్తీస్ గడ్, ఓడిశా రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్న ఖమ్మం జిల్లా నుంచి జాతీయ రాజకీయలకు 'సింహ గర్జన' కాదుకాదు.. 'చంద్ర గర్జన' చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖమ్మం నగరం నుంచే రాబోయే ఎన్నికలకు సైరన్ మోగించనున్నారు. సమర శంఖం పూరించనున్నారు. దేశంలో బీజేపీ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రత్యామ్నయం అని చూపించుకునేందుకు బలప్రదర్శన జరుగుతోందన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమేంటి..? ఆ పార్టీ భవిష్యత్ లో ఏం చేయబోతుంది..? ఏ పార్టీలను కలుపుకునేందుకు ప్రయత్నం చేస్తుంది..? ఏ రాజకీయ పార్టీలకు ఫుల్ స్టాఫ్ పెట్టే ప్రయత్నం జరుగుతోందనే విషయాలను సీఎం కేసీఆర్ ప్రకటన చేసే అవకాశం ఉంది. అంతే కాకుండా బీజేపీ పార్టీని ఎలా ఎదుర్కోవాలో కూడా కార్యకర్తలకు దిశనిర్దేశం చేసే అవకాశం ఉన్నట్లు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మంది జన సమీకరణ కోసం అన్ని నియోజకర్గాల్లోని జనం ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల నుంచి బహిరంగ సభకు వచ్చే జనాలు ఇబ్బందులు కల్గించకుండా 100 ఎకరాల్లో బహిరంగ సభ స్థలం, 228 ఎకరాల్లో పార్కింగ్ స్థలాలు, 1000 మంది వాలంటీర్లు 100 మొబైల్స్ టాయిలెట్స్, 8లక్షల మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 50ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేసి ఏ ఒక్కరికి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

**నలుగురు సీఎంలు, కీలక నేతలు హాజరు**

ఖమ్మం జిల్లాకు నలుగురు సీఎంలు నేడు హాజరువుతున్నారు. సీఎం కేసీఆర్ తో పాటు కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు పినరయి విజయన్, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అఖీలేష్ యాదవ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్సీ



పువ్వాడ నాగేశ్వరరావు నేడు ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఈనెల 17న తెలంగాణ రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రులు, సీఎం కేసీఆర్ తో కలిసి తన ఇంట్లో బ్రేక్ పాస్ట్ చేసి, అక్కడ నుంచి సమీక్ష చేసుకుని, ఆ తరువాత రెండు హెలికాప్టర్ల ద్వారా యాద్రాద్రికి రానున్నారు. అక్కడ దేవాలయం నిర్మాణం, వాటి ప్రత్యేకతల గురించి తెలియజేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు భోజనం విరామం అనంతరం అక్కడ నుంచి ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో అక్కడ దిగిన తరువాత నేరుగా కలెక్టర్ భవనం వద్దకు వెళ్లి అక్కడ ఆ భవనాన్ని ప్రారంభిచనున్నారు. అనంతరం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి, అక్కడ నుంచి నేరుగా సభావేదిక వద్దకు చేరుకోనున్నారు.సభావేదిక పై కేవలం ముఖ్యఅతిథిగా వచ్చిన కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ మాట్లాడిన తరువాత మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, ఆ తరువాత భగవంత్ మాన్, క్రేజివాల్ మాట్లాడిన అనంతరం సీఎం కేసీఆర్ చివరి వ్యాఖ్యకర్తగా మాట్లాడనున్నారు. మొత్తం ఖమ్మం జిల్లాలో 2గంటల నుంచి 4.30 గంటల వరకు బహిరంగ సభ జరగనుంది. ఈ సభ అనంతరం తెలంగాణ సంప్రదాయం ప్రతిబింబించాల పోచంపల్లి, నారాయణ పేటలో తయారు చేసేన శాలువలతో సీఎం కేసీఆర్ అతిథులకు సత్కారం చేయనున్నారు. అనంతరం కరీం నగర్ కళాకారులు రూపొందించిన సిల్వర్ ఫిలిగ్రి వీణఒక్కోక్కరికి జ్ఞాపికను అందించనున్నారు. అనంతరం ప్రత్యేకంగా తెప్పించిన బాణాసంచాను పెల్చునున్నట్లు తెలిపారు

## ఏన్కూరు కు నాలుగు రాష్ట్రాల వలస కూలీలు





**ఏన్కూరు, జనవరి 17 (విజయం న్యూస్)**

ఏన్కూర్ మండలంలో మిర్చి కోతలకు నాలుగు రాష్ట్రాల నుంచి వలస కూలీలు వచ్చారు. గత కొన్ని రోజుల నుంచి మిర్చి కోతలు జరుగుతున్నాయి. ఈ ఏడాది సుమారు 13వేల ఎకరాల్లో రైతులు మిరప సాగు చేశారు. రైతులు ఎన్నో ఒడిదుడుకులు, ఎంతో శ్రమ నోర్చి పంటను పండించారు. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం కోతలకు వచ్చాయి. దీంతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, చతిస్గడ్ రాష్ట్రాల నుంచి ఇప్పటివరకు సుమారు 5000 మంది కూలీలు వచ్చి ఉంటారని అంచనా. ప్రతి ఏటా ఏన్కూరు మండలానికి సుమారు 10 వేల నుంచి 15 వేల వరకు వలస కూలీలు వస్తుంటారు. ఇంకా చాలామంది వచ్చే అవకాశం ఉన్నది. వీరిలో చాలావరకు చేలల్లోనే గుడారాలు వేసుకుని ఉంటారు. వీరికి కావలసిన సౌకర్యాలను రైతులు ఏర్పాటు చేస్తారు.



# చరిత్ర తిరగరాస్తున్న 'ఖమ్మం కలెక్టరేట్'



(మొదటిపేజీ తరువాయి)

దక్కబో తుంది..యాధృశ్ఛకమా, కలిసివచ్చిందేమో తెలియదు కానీ.. ఖమ్మం కలెక్టరేట్ కు అద్భుత అవకాశం పొందిందనే చెప్పాలి.. ఎందుకోసమంటే..? తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మాణం చేసిన సమీకృత కలెక్టరేట్ భవనం నిర్మాణం పూర్తై ప్రారంభానికి సర్వం సిద్ధమైంది.. అన్ని అంగులతో, హైటెక్ రేంజిలో కార్పోరేట్ స్థాయిలో నిర్మాణం చేసిన ఈ కలెక్టరేట్ భవనంకు మహర్ధశ పట్టిందనే చెప్పాలి. దేశంలోనే అత్యంత కీలక ముఖ్యమంత్రులైన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, పినరయి విజయన్ చేతల మీదగా ఈ కలెక్టరేట్ భవనంను ప్రారంభించనున్నారు. అంతే కాకుండా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ కూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్నారు. ఎప్పుడు లేని విధంగా, ఎక్కడ జరగని విధంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ను నలుగురు సీఎం, ఒక మాజీ సీఎంలు ప్రారంభించబోతున్నరంటే నిజంగా ఖమ్మం కలెక్టరేట్ ఎంత అదృష్టం పొందాలి. అంతేనా..?

**సీఎం కేసీఆర్ కు నచ్చిన నాయకుడి వర్థంతి సందర్భంగా..?**


తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత ప్రియాతిప్రియమైన నాయకుడు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అత్యంత ప్రియమైన అభిమాన నాయకుడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు. ఆయన జనవరి 18న చనిపోవడం జరిగింది. అందుకే మంగళవారం ఆయన వర్థంతి జరుగుతుంది..ఇసీఎం కేసీఆర్ కు ఇష్టమైన నాయకుడు, మంత్రి పువ్వాడకు ప్యాన్ అయిన నందమూరి తారకరామారావు వర్థంతి రోజున నలుగురు ముఖ్యమంత్రుల చేతిమీదగా, 5లక్షల మంది జన సమూహం నడుమ ప్రారంభమవుతుందంటే ఆ కలెక్టరేట్ ఎంత మోక్షం కల్గి ఉండాలి. యాధృశ్ఛకంగా జరిగిందా..? కావాలనే సీఎం కేసీఆర్ ఈ తేదిని ప్రకటించారా..? తెలియదు కానీ.. మంగళవారం రోజున మాత్రం ఖమ్మం కలెక్టరేట్ ఒక చరిత్ర సష్టించబోతుందనే చెప్పాలి.

**చరిత్ర లిఖించబోతున్న ఖమ్మం నగరం**


ఒక వైపు ఖమ్మం కలెక్టరేట్ కు ఒక చరిత్ర లిఖించబోతుంటే మరో వైపు ఖమ్మం నగరం కూడా మరో రికార్డును తన ఖాతాలో వేసుకోబోతుంది. ఖమ్మం నగరంలో 5లక్షల మందితో ఏనాడుఇంత పెద్ద బహిరంగ సభ జరగలేదు. అంతే కాకుండా దేశానికే బెస్ట్ సీఎంలుగా ఉన్న కేరళ సీఎం పినరయ్ విజయన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఒకే వేదికపైకి రావడం, ప్రతిపక్షంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఒక సంచలనమే. అంతే కాకుండా రాష్ట్ర స్థాయి పార్టీని జాతీయ స్థాయి పార్టీగా మార్చుకున్న తరువాత మొట్టమొదటి బహిరంగ సభ ఇదే కావడం గమనర్హం.

**విద్యుత్ ఆలంకరణలో కలెక్టరేట్ భవనం**

బుధవారం నూతన కలెక్టర్ భవన సముదాయాన్ని సీఎంలు ప్రారంభించనున్న నేపథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచనల మేరకు కలెక్టరేట్‌ను విద్యుత్ దీపాలంకరణతో అందంగా ముస్తాబు చేశారు.మంత్రి పువ్వాడ అజయ్ కృషి ఫలితంగా ఇవాళ నూతన కలెక్టరేట్ భవన సముదాయం సరికొత్త



అందాలతో కళకళలాడుతోంది. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో తళుక్కున మెరిసిపోతోంది. నూతన కలెక్టరేట్‌కు పరిమళభరితమైన పూల చెట్లును ఏర్పాటు చేయడంతో ప్రాంగణం సువాసనలతో నిండిపోయింది. మంత్రి పువ్వాడ అజయ్ చూపిన చొరవ వలన సువిశాల విస్తీర్ణంలో కొలువుదీరిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణ అంతా ఎటుచూసినా పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపింపజేస్తోంది. కార్యాలయ ప్రాంగణంతో పాటు చుట్టూ పరిసరాల్లో అడుగడుగునా అందమైన పూల మొక్కలు, చెట్లను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు



# ట్రెండింగ్ నేత 'సంజీవ్'



(మొదటిపేజీ తరువాయి)

సంజీవ్ నాయక్ గత మూడేళ్లుగా ఇల్లెందులో వరుస పర్యటన చేపడుతున్నాడు. మారుమూల గ్రామాలకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాడు. పెళ్లిళ్ళు,ఫంక్షన్ లు,శుభ కార్యాలకు హాజరవుతున్నాడు.ఎక్కడ ఆలయం శంకుస్థాపన జరిగిన విరాళాలు ఇస్తున్నాడు.ఎటువంటి పదవి లేకపోయినా ప్రజల్లోకి వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నాడు.నూతన ట్రెండుకు సంజీవ్ నాయక్ శ్రీకారం చుట్టాడు.వారానికి మూడు రోజులు ఇల్లెందులోని తిష్ట వేస్తున్నా డు. రాబోయే రోజుల్లో నియోజవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించేందుకు శ్రీకారం చుడుతున్నాడు.రెండు మూడు నెలల్లో కీలక నిర్ణయం తీసుకుంటాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

**ఇంతకీ ఎటు వైపు....**

సంజీవ్ నాయక్ ఏ పార్టీ నుండి బరిలోకి దిగుతాడని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇన్ని సామాజిక కార్యక్రమాలు, మానవీయ కార్యక్రమాలు చేపట్టడంతో అందరిలో ఆసక్తిని రేపుతుంది. గ్రామాల్లో వరుసగా పర్యటన చేపడుతున్న సంజీవ్ నాయక్ ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతాడని అందరిలో ఆసక్తి నెలకొంది.అన్ని పార్టీల నాయకులలో ఇదే ఉత్కంఠ.ఏది ఏమైనప్పటికీ సంజీవ్ నాయక్ ఇల్లెందు నియోజకవర్గంలోని పోటీ చేయడం ఖాయమని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఏ పార్టీ అనేది త్వరలోనే ఆయనే స్వయంగా ప్రకటిస్తాడని చెబుతున్నారు. ఈ పరిణామంతో ఇల్లెందులో ఉత్కంఠ భరిత రాజకీయ కోణం వెలుగు చూస్తుంది.

**కేటీఆర్ తో సంజీవ్ నాయక్ కు సన్నిహిత సంబంధాలు..**

ఉద్యమ సమయం నుంచి ఆయనకి కేటీఆర్ తో ప్రత్యేక అనుబంధం ఉందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కేటీఆర్ తో సత్సంబంధాలు కొనసాగిస్తూనే ఇల్లందు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఇల్లెందు పైనే ఎందుకు దృష్టి సారించాల్సి వచ్చిందని సంజీవ్ నాయక్ ను పలువురు అడగ్గా అయన ఈ విధంగా స్పందించారు.వెనకబడిన ప్రాంతం అభివృద్ధి చేసేందుకు తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నాడు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతానని వెల్లడించాడు. ప్రజల్లో ఉండేందుకు అన్ని విధాలుగా సమాయత్తమవుతునాన్నని ప్రకటించాడు. ఏది ఏమైనప్పటికీ ఇల్లెందు నియోజకవర్గంలో ఉత్కంఠ భరిత రాజకీయ సందడి నెలకొంది. ఏ పార్టీ వైపు ఎవరు పోటీ చేస్తారు అనేది ఆసక్తి నెలకొంది.ఈ ఉత్కంఠకు తెరపడడలంటె మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

**ఇటీవల ర్యాలీ భారీ సక్సెస్.**

సంజీవ్ నాయక్ నేతృత్వంలో సీఎం కేసీఆర్ గిరిజన రిజర్వేషన్ పెంచడంపై భారీ ర్యాలీ నిర్వహించారు.ఇల్లందు పట్టణంలోని గోవింద్ సెంటర్ నుండి లలితాపురం వరకు భారీగా మోటార్ సైకిల్ ర్యాలి తీశారు. సంజీవ్ నాయక్



పాదయాత్ర చేస్తూ ప్రజలందరికీ అభివాదం చేస్తూ ముందుకు నడిచాడు.ఈ అంశం రాజకీయంగా మరింత వేడిని పెంచింది.రాబోయే రోజుల్లో ఏ పార్టీ నుండి ఎవరు అనేది సస్పెన్స్ గా మారింది.ఏది ఏమైనాప్పటికీ కీలక పరిణామాలు జరిగే అవకాశాలు లేకపోలేదు.

**ఆయన వెంటే పయనం**

గత రెండేళ్లుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంట సంజీవ్ నాయక్ పయనిస్తున్నారు. పెద్దల ఆశీస్సులు తుమ్మలకు ఉండడంతో సంజీవ్ నాయక్ తుమ్మలను ఫాలో అవుతున్నారు. ఎట్టి పరిస్థితిలో ఈ దఫా ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయం తుమ్మలకు చెప్పినట్లు సమాచారం తుమ్మల అంగీకారం తెలిపినట్టు సంజీవ్ నాయక్ వర్గీయులలో ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తుమ్మలకు విశేష ప్రజాదరణ ఉన్న విషయం తెలిసింది. ఈ దఫా జరిగే ఎన్నికలలో సంజీవ్ నాయక్ పోటీ చేసినట్లయితే తుమ్మల వర్గీలంతా సంజీవ్ నాయక్ మద్దతు తెలిపే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తుంది. వ్యక్తిగతంగా సంజీవ్ నాయక్ ప్రజల్లో ఉన్న క్రేజీకి తుమ్మల వర్గీయులు తోడైతే విజయం సంజీవ్ విజయం వరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ వచ్చే ఎన్నికలు రసవంతంగా సాగనున్నాయి. ఈసారి ఇల్లందులో ఎవరు పాగా వేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఇల్లందు రాజకీయాలు బొగ్గుల మండుతున్నాయి. రానున్న రెండు మూడు నెలల్లో ఆ వేడి ఇంకా పెరుగుతుంది రసవతరంగా రాజకీయం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామీకం "ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం"



**తిరుమలాయపాలెం, జనవరి 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో మంగళవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు రేపు ఖమ్మంలో టిఆర్ఎస్ బహిరంగ సభకు ముందస్తుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తు బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ జిల్లాలో భారీ బహిరంగ సభలకు విపరీతమైన ఖర్చు పెడుతూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని తక్షణమే ప్రజా సమస్యలపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమస్యల డిమాండ్లతో కూడిన బహిరంగ లేఖను రేపు ముఖ్యమంత్రికి ఇచ్చేందుకు పర్మిషన్ ఇవ్వక పోగా న్యూడెమోక్రసీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పార్టీ జిల్లా కార్యదర్శిని ఖమ్మంలో అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించటాన్ని, తిరుమలాయపాలెం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది తక్షణమే బేశరతుగా ఎలాంటి షరతులు లేకుండా పార్టీ జిల్లా కార్యదర్శిని నగర కార్యదర్శి పాముల మోహన్ రావు ఇద్దరిని తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో రేపు సభను కచ్చితంగా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి ఆడెపు నగేష్, నందిపాటి ఉపేందర్, దారు మల్ల శ్రీరాములు,యన్.గురవయ్యా, డాన్, కారుపాటి వీరస్వామి, సురేష్ ,లెనిన్ ,నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## గుమ్మడి రాజయ్యకు ఘన నివాళి

**తిరుమలాయపాలెం, జనవరి 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామంలో గుమ్మడి,రాజయ్య (54) అనారోగ్యంతో మరణించినాడు , విషయం తెలుసుకున్న యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ, జిల్లా నాయకులు గుమ్మడి కనకరాజు, కమటం రామచంద్రు, పూల మాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం జిల్లా నాయకులు గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ రాజయ్య మాలలు ఎల్లప్పుడూ ఐక్యతగా ఉండాలని కోరుకునే వాడని మాలలకు ఎటువంటి అవసరం వచ్చిన సహకరిస్తూ ఉంటాడని కమ్యూనిస్టు పార్టీ వీరఅభిమాని పార్టీ కొరకు ఏమైనా చేయాలంటే సిద్ధంగా ఉంటాడని, రాజయ్య మరణం మాల కులానికి తీరనిలోటని అన్నాడు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల పాలేరు కన్వీనర్, కమటం, లక్ష్మణ్, మండల సహాయకార్యదర్శి, దామల్ల, ఉపేందర్, అంబేద్కర్ సంఘం గ్రామం అధ్యక్షుడు, నేతకానీ, వెంకన్న, కమటం. చిన్న విరస్వామి, బూరుగు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు



## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి



**ఏన్కూరు, జనవరి 17 (విజయం న్యూస్)**

ఖమ్మంలో బుధవారం జరిగే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు సంబంధించి భారీ బందోబస్తు ఏర్పాట్లు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా మండలాల్లో కూడా వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తుని మంగళవారం డిఐజి చంద్రశేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపి వినిత్, సత్తుపల్లి ఏసిపి వెంకటేష్ లు పరిశీలించారు. ఖమ్మం ఇతర ప్రాంతాలకు వెళ్ళు వాహనాల రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పోలీసులకు తగిన సూచనలు చేశారు.

## డిఏఈ క్రీడా పోటీలు ప్రారంభం.

అశ్వాపురం, జనవరి 17, (విజయం న్యూస్)

ఆల్ ఇండియా అణశక్తి విభాగం 37వ క్రీడ, సంస్కృతిక పోటీలు మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీలో మంగళవారం బ్యాడ్మింటన్ క్రీడా పోటీల లను మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ జిఎం కెవి థాలే ప్రారంభించారు. మొదటి రోజు కోణార్క్, నాగార్జున జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. 8 రాష్ట్రాలకు చెందిన 8 యూనిట్ల పరిధిలోని క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 21వ తేదీ వరకు జరగనున్నాయి.



# 'ఖమ్మం గుమ్మం' గులాబీ మయం



**ఎక్కడ చూసిన గులాబీ రంగు జెండాలు, ప్లెక్సీలు**

**భారీగా ఏర్పాట్లు చేసిన బీఆర్ఎస్ పార్టీ**

**సభా ప్రాంగణాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు తన్నీరు, పువ్వాడ**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం జిల్లా గులాబీమయమైంది. ఎక్కడ చూసిన హోర్డింగ్ లు, జెండాలు, ప్లెక్సిలు.. ముఖ్యంగా ఖమ్మం నగరంలోని ఇరువైపుల గులాబీ రంగు గుబెలుమనిపిస్తుంది. ఎక్కడ చూసిన బీఆర్ఎస్ గురించే చర్చ. ఎక్కడ చూసిన ప్లెక్సీలు, కటౌట్లతో రోడ్లన్ని నిండిపోతున్నాయి. ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారులు, ఖమ్మం నగరంలోని జాతీయ రహధారులు ప్లెక్సిలతో నిండిపోయాయి. అలాగే 13 నియోకవర్గాలను టార్గెట్ చేసుకుని జన సమీకరణ చేస్తున్న సందర్భంగా అక్కడ ప్లెక్సీలు, వాల్ పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎవరు ఊహించని విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

సభా ప్రాంగణం వద్ద భారీ ఏర్పాట్లు

ఖమ్మం నగరంలోని రఘునాథపాలెం మండలం శివారులోని వీవీపాలెం సమీపంలో నూతన కలెక్టరేట్ పక్కనే 100 ఎకరాల్లో సభావేదికను ఏర్పాటు చేస్తుండగా, మరో 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సభా వేదికను అద్భుతంగా అలంకరించారు. సభా ప్రాంగణం ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే నూతన కలెక్టరేట్ వరకు ఎక్కడ చేసిన ప్లెక్సీలు, కౌటవుట్లే కనిపిస్తున్నాయి. గ్రౌండ్ మొత్తం బ్యానర్లతో నిండిపోయింది. పదుల సంఖ్యలో బెలూన్స్ ను ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణాన్ని అద్భుతంగా నిర్మాణం చేస్తున్నారు. ఎక్కడ, ఎప్పుడు చూడని విధంగా కనివిని ఎరుగని రితీలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా 26 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వీఐపీ, వీవీఐపీ, మీడియా పాయింట్, లాడ్జెస్ట్ స్క్రీన్స్, అందరు చూసే విధంగా సభావేదికను ఏర్పాటు చేశారు. సుమారు 5లక్షల మంది జనాలను తరిలించే ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించిన రూట్ మ్యాఫ్ ను కూడా పోలీసుల విడుదల చేశారు.

26 సెంటర్లలో పార్కింగ్ ఏర్పాటు

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్, సూర్యపేట, ములుగు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివస్తున్నందున వారందరికి ఎలాంటి అసౌఖర్యాలు జరగకుండా పోలీసులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను సభ ప్రాంగణానికి అత్యంత సమీపంలో 250 ఎకరాల్లో పార్కింగ్ ను ఏర్పాటు చేశారు. అందుకు కావాల్సిన వాహనాలను వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోకి వెళ్లేందుకు క్యూఆర్ కోడ్ ను కూడా అన్ని వాహనాల డ్రైవర్లకు పంపించనున్నారు. దీంతో నేరుగా వారు ఆ క్యూఆర్ కోడ్ ద్వారా వారికి కేటాయించిన జిల్లా పార్కింగ్ ప్రదేశానికి



వాహనం వెళ్లనుంది. అలా చాలా పకడ్భందిగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రూట మ్యాఫ్ లో చెప్పిన విధంగా వాహనాలను వారికి కేటాయించిన స్తలంలో పార్కింగ్ కు ఏర్పాట్లు చేశారు.

సభా వేదికలను పరిశీలించిన మంత్రులు

ఖమ్మం నగరంలో ఈనెల 18న జరిగే బహిరంగ సభకు భారీగా జనసమీకరణ జరుగుతున్న నేపథ్యంలో పలువురు నాయకుల ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బహిరంగ సభకు ఇంచార్జ్ గా వచ్చిన రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు. వారితో పాటు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, గాయత్రి రవి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరర్ రెడ్డి, కౌసిక్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు నిరంతరం పర్యవేక్షణ చేస్తుండగా, మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతిరాథోడ్ పరిశీలించారు. ఇక తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, గాయత్రి రవి, ఎమ్మెల్సీలు తాతామధుసూదన్, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు నిత్యం గ్రౌండ్ వద్దనే ఉంటూ పొద్దుగల, రాత్రి అనేది లేకుండా నిరంతరం పనిచేస్తున్నారు. సభా స్థలి వద్ద ఏర్పాట్లు క్షుణంగా పరిశీలిస్తున్నారు. కలెక్టర్ మొత్తం కలియతిరిగారు. పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం సభా వేదిక వద్ద నడుచుకుంటూ ఏర్పాట్లను పరిశీలించారు.

# దేశ రాజకీయాలలో సరికొత్త మార్పుకు శ్రీకారం...

## బిఆర్ఎస్ సభతో... సత్తా చాటుదాం.

మణుగూరు జనవరి 17( విజయం న్యూస్)

ఖమ్మంలో నిర్వహించే బి.ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ సభ చారిత్రకమైనదని, దేశ రాజకీయాలలో మార్పులు తీసుకువస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.భారత రాష్ట్ర సమితి ఏర్పాటయ్యాక రేపు ఖమ్మం లో మొట్టమొదటిసారిగా నిర్వహించే చారిత్రకమైన భారీ బహిరంగ సభ జన సముద్రంలో తరలివచ్చి సక్సెస్ చేయాలని ఆయన అన్నారు, ఖమ్మం సభతో దేశ రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని అభిప్రాయపడ్డారు, అనవసరమైన విమర్శలు చేస్తున్న బిజెపి నేతలు వారి పార్టీ పాలిస్తున్న రాష్ట్రంలో తెలంగాణలో అమలవుతున్న పథకాలు అమలు చేస్తున్నారా? అని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పాలకులు కేవలం తమ పార్టీ నాయకులకు మాత్రమే పథకాలు అందించాలని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పథకం పేద వాడికి నేరుగా వారి ఖాతాలో వెళ్తుందని అన్నారు . పార్టీ కార్యకర్తలు కావాలని దేశానికి బి.ఆర్.ఎస్ పార్టీ కి కెసిఆర్ లాంటి నాయకుడు కావాలని అన్నారు, సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, రైతులు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు, సీఎం కేసీఆర్ తో పాటుగా మరో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాజీ ముఖ్యమంత్రి హాజరవుతున్నారు అన్నారు, ప్రతి నియోజకవర్గానికి ఒక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామని ప్రతి వాహనానికి పార్కింగ్ చేసుకోవడానికి బార్కోడిస్తున్నామని దీంతో సభకు వచ్చేవారికి సులభం అవుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి తరహాలో అభివృద్ధి జరగాలంటే అది బి ఆర్ ఎస్ జాతీయ అధ్యక్షుడు సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుంది అన్నారు . ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి అధికార దాహంతో ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ లో ధారాధాత్తం చేస్తుందని ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.



## ఖమ్మం భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్న గులాబీ సైన్యం....

**మణుగూరు జనవరి 17 (విజయం న్యూస్)**

జనవరి 17న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో గులాబీ సైన్యం రేపు ఖమ్మంలో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు గులాబీ జెండాలతో ఏర్పట్లలో నిమగ్నమయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు ఖమ్మంలో జరగబోయే భారీ బహిరంగ సభ ఎంతో ప్రతిష్టమైనదని సీఎం కేసీఆర్ తో పాటు పలువురు సీఎంలు మాజీ సీఎంలు, హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు, పినపాక నియోజకవర్గం నుండి సుమారు 220 బస్సులు, కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు, అదేవిధంగా సుమారు 1000 కార్లతో సభకు జనం రానున్నట్లు తెలిపారు, నియోజకవర్గం నుండి సుమారు 15,000 మందిని జన సమీకరణ చేయడం జరిగిందన్నారు, ప్రతి గ్రామపంచాయతీ నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభను విజయవంతం చేసే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు,



## చామకూరి చిన్న వెంకన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ



**తిరుమలాయపాలెం, జనవరి 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్. చామకూరి రాజు తండ్రి చామకూరి చిన్న వెంకన్న 75 సంవత్సరాలు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు మృతుడుకు ముగ్గురు కుమారులు కుమార్తె కలరు చిన్న వెంకన్న మృతి వార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ జగదీష్, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, దొండేటి అశ్విని కుమార్, రాయల సునీల్, సోషల్ మీడియా అధ్యక్షులు దూదిమెట్ల శ్రీనివాస్, పిండిప్రోలు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, దొడ్డ గురవయ్య, చామకూరి శరత్, చిన్న వెంకన్న వివిధ పార్టీ నాయకులు పూలమాలలు వేసి భౌతికయాన్నికి నివాళు లర్పించారు

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటిసి

**తిరుమలాయపాలెం, జనవరి 17 (విజయం న్యూస్)**

బచ్చోడు గ్రామ పంచాయితీలో జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ నాలుగు లక్షల రూపాయల విలువగల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు కార్యక్రమంలో బచ్చోడు గ్రామ సర్పంచ్ రామసహాయం హరిత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, షేక్ ఖరీం, పెద్ద మల్లయ్య వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రూట్ మ్యాప్ రెడీ




### బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు అధికారికంగా రూట్ మ్యాఫ్ ను విడుదల చేసిన టీఆర్ఎస్ పార్టీ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఈనెల 18న ఖమ్మంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అవిర్భంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఖమ్మం కమీషనర్ అఫ్ పోలీస్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. ఖమ్మం నందు నిర్మించిన కొత్త కలెక్టరేట్ కార్యాలయ సముదాయాల ప్రారంబోత్సవం మరియు అనంతరం జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగ సభ ఉన్నదున18.01.2023 న ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2.30గంటల వరకు ఖమ్మం వైపునకు వచ్చు సాధారణ, భారీ వాహనాల ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించుట లో భాగముగా ఈ క్రింద తెలిపిన రూట్లలో ఖమ్మం టౌన్ నుండి దారి మళ్ళించనైనది అని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలందరు సహాకరించాలని కోరారు.

**ఖమ్మం నగరం లోని వారు ప్రయానించుటకు దారి మళ్లించిన వాహనాలు వెళ్ళు మార్గాలు:**

1. ఖమ్మం నగరం లోనుండి హైదరాబాద్ మరియు వరంగల్ వైపు వెళ్ళు వారు నాయుడు పేట, ఎదులాపురం వరంగల్ క్రాస్ రోడ్డు మీదుగా మరిపెడ బంగ్లా-తోర్రురు- హైదరాబాద్/వరంగల్ వైపు వెళ్ళవలెను.
2. ఖమ్మం నగరం లోనుండి విజయవాడ, వైరా రాజమండ్రి మరియు సత్తుపల్లి వైపు వెళ్ళు వాహనాలు వేంకటగిరి క్రాస్ రోడ్డు - కోదాడ- విజయవాడ హై వే వైపువెళ్ళవలెను.
3. ఖమ్మం నగరం లోనుండి ఇల్లందు వైపు వెళ్ళు వాహనాలు రామన్న పేట, డోర్నకల్, మహబుబాబ్ వైపు వెళ్ళవలెను. 4. ఖమ్మం నగరం లోనుండి కోదాడ వైపు కు వెళ్ళు వాహనాలు ముస్తఫ నగర్ మీదుగా బోనకల్ - చిల్లకల్లు వైపు వెళ్ళవలెను.
5. ఖమ్మం నగరం లోనుండి మహబూబాబాద్ వైపు కు వెళ్ళు వాహనాలు నాయుడు పేట క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్, తిరుమలాయపాలెం మరిపెడ మీదుగా మహబూబాబాద్ వైపు వెళ్ళవలెను.

కావున ప్రజలందరికి మనవి చేయునది ఏమనగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండుట వలన అత్యవసర ప్రయాణాలు తప్ప, అనవసర ప్రయణాలను చేయకండి, ట్రాఫిక్ లో ఇరుక్కొని ఇబ్బంది. పడవలసి వస్తుంది. దారి మళ్లించిన మార్గాలను గుర్తించి ఆ మార్గాలలో మీ ప్రయాణాలను కొనసాగించి ఖమ్మం పోలీస్ వారికి సహకరించగలరు అని విజ్ఞప్తి చేయుచున్నాము.

# బిజెపిని ఓడించడమే జ్యోతి బసుకు నిజమైన నివాళి...

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య.




మణుగూరు జనవరి 17 (విజయం న్యూస్)

భారత ప్రధాన మంత్రి పదవిని, భారతరత్నను తృణప్రాయం గా వదులుకున్న భారతదేశం గర్వించదగిన కమ్యూనిస్టు ముద్దుబిడ్డ కామ్రేడ్ జ్యోతి బస్సు అని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు .మంగళవారం అల్లే సుధాకర్ అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ జ్యోతి బస్ వర్ధంతి సభ నిర్వహించారు .ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి పదవిని తిరస్కరించి పార్టీ విధానాన్ని అమలుపరిచిన గొప్ప నేత అన్నారు. నేటి రాజకీయాలలో ఊసరవెల్లి పాత్ర పోషిస్తూ దొడ్డి దారిన పదవులు పొందుతున్నారని విమర్శించారు .నేటి యువతరానికి జ్యోతిబసు జీవిత చరిత్ర ఆదర్శమన్నారు భారతదేశంలోని సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన మహెూన్నత శిఖరం కామ్రేడ్ జ్యోతిబసు అని అన్నారు. యువతను ప్రోత్సహించాలని దృక్పథంతో ముఖ్యమంత్రి పదవిని కూడా వదులుకొని కామ్రేడ్ బుద్దా దేవ్ భట్టాచార్యకు అవకాశం ఇచ్చారన్నారు. భూసంస్కరణలు చేసి 14 లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత జ్యోతిబసుదే అన్నారు .కాంగ్రెస్ పార్టీ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొడుతూ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆయనదే అన్నారు .జనతా దళ్ యుపిఏ వన్ ప్రభుత్వాల ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారన్నారు .సోవియట్ యూనియన్ పతనానంతరం ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులకు ఒడిదొడుకులు వస్తున్న తరుణంలో కలకత్తాలో అంతర్జాతీయ కమ్యూనిస్టు సమావేశాలు నిర్వహించి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాలకు ఊతమిచ్చారన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టి ప్రజల కోసం సాధారణ జీవితం నడిపిన నాయకుడు అన్నారు. అనేక త్యాగాలు చేసిన నాయకుడు అన్నారు. దాడులను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడిన కమ్యూనిస్టు ప్రభుత్వం 22 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా ముఖ్యమంత్రి పదవి నిర్వహించారన్నారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ చేతుల్లో కీలుబొమ్మగా మారిందన్నారు రాజ్యాంగాన్ని అమలు కాకుండా చేసేందుకు విధ్వంసాలు చేస్తుంది అన్నారు . ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు కుట్ర కుట్ర పన్నుతోందన్నారు బిజెపిని ఓడించడమే జ్యోతిబసుకి ఇచ్చే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు, నాయకులు ఉప్పతల నరసింహారావు ,బొల్లం రాజు, మాచారపు లక్ష్మణరావు ,తోట పద్మ ,నంద ఈశ్వరరావు ,అల్లే సుధాకర్, రమేష్ ,ములకల ఉత్తమ్ ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా చైతన్యవంతుల జిల్లా

**-ఎక్కువ కాలం మోసం చేయలేరు**
**-బీఆర్ఎస్ తో కెసీఆర్ కు వీ ఆర్ ఏస్ ఖాయం**
**-విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, ఇక్కడ ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేరని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తానన్నాడట అలా ఉంది కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పరిస్థితి అని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీలకు నిధులు ఇవ్వలేని ప్రభుత్వం బీ ఆర్ ఎస్ తో దేశాన్ని బాగు చేస్తదా అని విమర్శించారు. 8 సంవత్సరాలలో ఏ ఒక్క రంగం కూడా అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. స్థానిక మంత్రి నాయ పైసా కూడా హైదరాబద్ నుండి తీసుకురాలేదని జిల్లా ప్రజల కట్టే పన్నులు, ఎల్ఆర్ఎస్, బీ ఆర్ ఎస్ లతో వచ్చే ఆదాయంతో తన ఆస్తులు ఉన్న ఏరియాలో నాలుగు డివైడర్లు కలర్ఫుల్ లైట్లు వేయించి అభివృద్ధి చేశామని చెప్తూ డప్పు కొట్టుకుంటున్నారని విమర్శించారు. అంత అభివృద్ధి చేసిన వాళ్లయితే బహిరంగ సభకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అవినీతిపరుల ఫోటోలకి బదులు అభివృద్ధి కార్యక్రమాలను పెట్టి ఉండాలని అన్నారు. మున్సిపాలిటీలను అభివృద్ధి చేశామని చెబుతున్న కేటీఆర్ ఏ ఒక్క మున్సిపాలిటీకి ప్రత్యేక నిధుల కేటాయించలేదని స్పష్టం చేశారు. వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల అభివృద్ధికి ఎంత మొత్తం నిధులు కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ విధానాలు అరచేతుల్లో వైకుంఠపురం చూపించే విధంగా ఉంటాయని ఆచరణకు మాత్రం రావని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించిన కెసీఆర్ ఇంతవరకు నిధులే విడుదల చేయాలేదని అన్నారు. కుర్చీ ఏసుకొని కూర్చొని పోడు రైతులకు పట్టాలిస్తానని చెప్పి ఇంతవరకు ఒక్క రైతుకు కూడా పట్ట పంపిణీ చేయలేదని అన్నారు. కలెక్టరేట్ నిర్మాణానికి 38 కోట్లకి అంచనా వేస్తే ఆరు నెలల కాలానికే 20 కోట్లు పెంచి దాదాపు 50 నుంచి 60 కోట్ల ఖర్చు అయిందని, ఎప్పుడో ఆరెండ్ల కింద డబుల్ బెడ్ రూం ఇండ్లకు 5 లక్షల రూపాయలు కే టాయించి ఇప్పుడు 3లక్షల రూపాయలు ఇస్తామనడం లోనే మోసం కనపడుతుందని అన్నారు. ఇంకా ఇంకా మోసపోడా నికి జిల్లా ప్రజలు సిద్ధంగా లేరని ఖమ్మం నుండే కేసీఆర్ కు రాజకీయ వీఆర్ఎస్ తప్పదని హెచ్చరించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..అధికారాలు ఎవరికి శాశ్వతం కాదని అన్నారు. హరీష్ రావు కాంగ్రెస్ గురించి మాట్లాడే ముందు గతంలో కాంగ్రెస్ ఏం చేసిందో గుర్తుచేసుకుని మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయలవీరభద్రం,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,ఖమ్మం నగర కాంగ్రెస్ కార్పోరేటర్లు మిక్కిలినేని మంజులానరేందర్,ముస్తఫారఫేదాభేగం,రాష్ట్ర మైనారిటి నాయకులు బి యచ్ రబ్బాని,నగర బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర మైనారిటి అద్యక్షులు అబ్బాస్,నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేశం యావత్తు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుంది

**లక్షలాది మంది మద్దతుతో కనీవినీ ఎరుగని రీతిలో ఖమ్మం సభ**
**ఖమ్మం సభతో దేశ రాజకీయాల్లో పెను మార్పులు ఆవిష్కృతం**
**కేంద్రం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండగడతాం: కేకే**

ఖమ్మం, జనవరి 17(విజయంన్యూస్) :

నేడు దేశం యావత్ కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుడు కె. కేశవరావు , బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులునామ నాగేశ్వరరావు గారు పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలో సభా వేదికను సందర్శించి, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ దేశం అబ్బుర పడేలా ఖమ్మం సభను ప్రజల మద్దతుతో బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కనీవినీ ఎరుగని రీతిలో సభ ఉంటుందని, విస్తృతమైన ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ ఎజెండాను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని అన్నారు.ప్రజల మద్దతుతో రాష్ట్రంలో బీఆర్ఎస్ దే మళ్లీ అధికారమని కేశవరావు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఖమ్మం సభ దేశానికి డిక్సూచి గా మారుతుందన్నారు.5 లక్షల మందితో నిర్వహించే ఖమ్మం సభ ప్రజా, రైతు వ్యతిరేక కేంద్ర పాలకులకు చెంప పెట్టులా ఉంటుందని అన్నారు.ఈ సభ దేశ రాజకీయాల్లో పెను మార్పులను ఆవిష్కరిస్తుందని నామ, కేశవరావు అన్నారు.విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దామోదరరావు, వెంకటేష్ నేత, సురేష్ రెడ్డి, రాష్ట్ర విద్య, సంక్షేమం కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేకేకు శాలువతో సన్మానం



సభలో పాల్గొనేందుకు ఖమ్మం వచ్చిన బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుడు కె. కేశవరావు గా రికి,దామోదర రావు కు, సురేష్ రెడ్డి, వెంకటేష్ నేత, వద్దిరాజు రవిచంద్ర కు ఘన స్వాగతం లభించింది. ఎంపీ నామ నాగేశ్వరరావు గారి స్వగృహానికి చేరుకున్న వారికి ఎంపీ నామ స్వాగతం పలికి, వారిని శాలువతో ఘనంగా సన్మానించారు.